తాగునీటి సమస్యకు త్వరలో పరిష్కారం

బంజారాహిల్స్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ఇంద్రానగర్, సాగర్ సొసైటీ, రోడ్ నంబర్ 14తో పాటు పలు బస్తీల ప్రజల తాగునీటి కష్టాలు తీరనున్నాయని కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ అన్నారు. సోమవారం జలమండలి మేనేజర్ హరిశంకర్‌కు వినతిపత్రం అందజేసిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడారు. రోడ్ నంబర్ 14 కేబీఆర్ పార్క్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తున్న పైప్‌లైన్‌తో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.



బీఆర్ఎస్ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న హబీబా సుల్తానా

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు

బోరబండ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని కాంగ్రెస్ నాయకురాలు హబీబా సుల్తానా అన్నారు. బోరబండ డివిజన్ పరిధిలోని భరత్‌నగర్ బస్తీ మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ గౌస్ మొయినుద్దీన్ (ఖలీల్)తో పాటు బస్తీకి చెందిన 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా ఆమె ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బోరబండ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి.అశోక్, భరత్‌నగర్ బస్తీ అధ్యక్షుడు ఖయ్యూమ్, మహేష్ కాసుల, మున్నా తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న మధురానగర్ సంక్షేమ సమితి అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి తదితరులు

సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి

వెంగళరావునగర్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ సర్కిల్ 19 పరిధిలోని పలు కాలనీలు, బస్తీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం యూసుఫ్‌గూడలోని జీహెచ్ఎంసీ సర్కిల్ 19 కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మధురానగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీ సంక్షేమ సమితి అధ్యక్షుడు ఎం.ప్రతాప్‌రెడ్డి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను స్వయంగా పరిశీలించి వాటిని పరిష్కరిస్తామని డీఎంసీ జకియా సుల్తానా, అధికారులు చెప్పారని ప్రతాప్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యనిర్వాహక కార్యదర్శులు రాజేంద్రప్రసాద్, సాయికుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణానికి వెళ్లొచ్చేసరికి కారు మాయం

పంజాగుట్ట, మార్చి 17(ఆంధ్రజ్యోతి): యజమాని మద్యం కొనుగోలు చేయడానికి వెళ్లిన సమయంలో కారు చోరీకి గురైన ఘటన ఆదివారం రాత్రి పంజాగుట్ట పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. అమీర్‌పేట్ లీలానగర్‌కు చెందిన తోట ప్రసాద్ ఈ నెల 16న రాత్రి స్నేహితుడితో కలిసి సికింద్రాబాద్‌లోని దక్కన్ క్లబ్‌లోకు వెళ్లాడు. అక్కడి నుంచి రాత్రి 8.45 గంటలకు తన కారులో ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యలో బేగంపేట్ గ్రీన్ పార్క్ హోటల్ సమీపంలో కారును రోడ్డుపై ఉంచి మద్యం కొనుగోలు చేసేందుకు వైన్స్‌కు వెళ్లాడు. వెంటనే వచ్చేస్తాను కదా అనుకుని ఇంజిన్ ఆన్‌లోనే ఉంచాడు. అయితే మద్యం కొనుగోలు చేసి వచ్చేసరికి కారు కనిపించలేదు. దీంతో ఆదివారం రాత్రి పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అతడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు.

బైక్‌పై వెళ్తున్న వారిని బెదిరించి డబ్బు లాక్కున్న ఆటో డ్రైవర్

బంజారాహిల్స్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనంపై వెళ్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను బెదిరించి డబ్బులు లాక్కున్న ఆటో డ్రైవర్‌పై కేసు నమోదైంది. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 13కు చెందిన పి.రాఘవేంద్ర సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 16న స్నేహితుడు నితీష్ రెడ్డితో కలిసి మాదాపూర్‌లో సినిమాకు వెళ్లాడు. తిరిగి వచ్చేటప్పుడు జూబ్లీహిల్స్ రోడ్డు 45 వైపు నుంచి వస్తుండగా ఎదురుగా ఆటో రావడంతో డ్రైవర్‌ను ఆపేందుకు ప్రయత్నించారు. అయితే అతడు ఆపకుండా వెళ్లిపోయాడు. అయితే బైక్‌పై వారు వస్తుండగా ఆ ఆటో డ్రైవర్ వారిని అడ్డగించి ద్విచక్రవాహనం తాళం లాక్కున్నాడు. అనంతరం రాఘవేంద్ర వద్ద ఉన్న రూ.5000 లాక్కున్నాడు. మరో వెయ్యి రూపాయలు ఆన్‌లైన్ ద్వారా తీసుకున్నాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ జుబైర్‌పై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

డివైడర్‌ను ఢీకొట్టిన కారు.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

బంజారాహిల్స్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణానగర్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్తున్న ఓ కారు వేగంగా దూసుకువచ్చి మెట్రో డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడని, అందుకే ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు.



విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్న వాసవీ సేవా కేంద్రం ప్రతినిధులతో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్

విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేత

ఖైరతాబాద్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): వాసవీ సేవా కేంద్రం ఆధ్వర్యంలో విద్యలో రాణిస్తూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉపకార వేతనాలు ఉందజేశారు. దీంతో పాటు వాసవీ సేవా కేంద్రంలో కొత్తగా నిర్మించిన సోలార్ పవర్ ప్లాంట్‌ను ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, వాసవీ గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యర్రం విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యర్రం విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. బీటెక్, బీ ఫార్మా, ఎంబీబీఎస్, బీడీఎస్, ఎంటెక్, ఎంబీఏ, ఎంఎస్సీ చదువుతున్న 130 మంది విద్యార్థులకు సాయం చేయడం గొప్ప విషయమన్నారు. ప్రధాని మోదీ సోలార్ విద్యుత్‌కు మంచి ప్రోత్సాహకాలు అందిస్తున్నారని, అందరూ సోలార్ విద్యుత్‌పై దృష్టి సారించాలని కోరారు.

తీరనున్న తాగునీటి కష్టాలు

- త్వరలో అందుబాటులోకి రానున్న ఎస్పీఆర్ హిల్స్ రిజర్వాయర్
- రహ్మత్‌నగర్, బోరబండ డివిజన్ల ప్రజలకు ఉపశమనం

బోరబండ, మార్చి17 (ఆంధ్రజ్యోతి): రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్ హిల్స్‌లో నూతనంగా నిర్మించిన 30లక్షల లీటర్ల సామర్థ్యం గల భూతల సర్వీస్ రిజర్వాయర్ (జీఎల్ఎస్ఆర్) త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రానుంది. రూ.10.7 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన రిజర్వాయర్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. దీంతో గత కొన్నేళ్లుగా నిర్ణీత సమయం లేకుండా జరిగిన తాగునీటి సరఫరాతో అవస్థలు పడిన జనం ఇకపై నిత్యం ఒకే సమయానికి నీటిని పట్టుకునే అవకాశం పొందనున్నారు. బోరబండ సైట్-1 కాలనీలోని రిజర్వాయర్ నుంచి ఎస్పీఆర్ హిల్స్ రిజర్వాయర్‌కు అనుసంధానం చేస్తూ వస్తున్న పైప్‌లైన్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ పనులు పూర్తయిన అనంతరం ఇతర ప్రాంతాల్లో మాదిరిగానే రెండు రోజులకోసారి నిర్ణీత వేళల్లో నీటి సరఫరా జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. రిజర్వాయర్ పనులు దాదాపు పూర్తికావడంతో జలమండలి అధికారులు నెల రోజులుగా ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. గత నెల 14న ప్రారంభమైన ట్రయల్ రన్ ద్వారా నీటి సరఫరా గతంలో కంటే మెరుగైందని అధికారులు వెల్లడిస్తున్నారు.

52 బస్తీల ప్రజలకు తీరనున్న నీటి కష్టాలు

3 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ రిజర్వాయర్ అందుబాటులోకి వస్తే బోరబండ, రహ్మత్‌నగర్ డివిజన్ల పరిధిలోని 52 బస్తీల ప్రజలకు నీటి కష్టాలు తీరనున్నాయి. మూడు, నాలుగు రోజులకు ఒకసారి, నిర్ణీత వేళలంటూ లేకుండా తక్కువ ప్రెషర్‌తో జరుగుతున్న నీటి సరఫరా విధానానికి ఇకపై చెక్ పడనుంది. రిజర్వాయర్ అందుబాటులోకి వస్తే రెండు డివిజన్లకు చెందిన 15 వేల నల్లా కనెక్షన్లకు నాణ్యమైన నీటి సరఫరా అందనుంది. ఉచిత నీటి సరఫరా పథకాన్ని ప్రారంభించేందుకు ఎస్పీఆర్ హిల్స్ ప్రాంతానికి నాలుగున్నర సంవత్సరాల క్రితం వచ్చిన అప్పటి మంత్రి కేటీఆర్‌కు స్థానికులు నీటి కోసం పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ విన్నవించారు. స్పందించిన కేటీఆర్ ఎస్పీఆర్ హిల్స్‌లోని 1 మిలియన్ లీటర్ల రిజర్వాయర్‌కు అనుసంధానం చేస్తూ 3 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో మరో జలాశయాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. ఆయన ప్రకటన మేరకు రిజర్వాయర్ నిర్మాణానికి జలమండలి అధికారులు ప్రణాళికలు రూపొందించి 2022 ఆగష్టు 3న నిర్మాణ పనులను ప్రారంభించారు. 600ఎంఎం వ్యాసం గల పైపులైన్ పనులు చేపట్టేందుకు రోడ్డు కటింగ్ కోసం రూ.37లక్షలు జీహెచ్ఎంసీకి చెల్లించాల్సి ఉన్నా, చెల్లింపులు లేకుండానే రోడ్ కటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. మరోవైపు జలాశయం సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను సంబంధిత అధికారులు కొత్తగా నిర్మించిన దిమ్మెలపైకి తరలించారు. ప్రహరీకి ఆనుకొని ఉన్న టాయిలెట్ బాక్సును మరో ప్రాంతానికి తరలించారు.



ఎస్పీఆర్ హిల్స్‌లో నిర్మించిన 3 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల రిజర్వాయర్

నిర్ణీత వేళల్లో నీటి విడుదల



బోరబండ, రహ్మత్‌నగర్ డివిజన్లకు చెందిన ప్రజల నీటి కష్టాలు త్వరలోనే తీరనున్నాయి. ఎస్పీఆర్ హిల్స్‌లో నిర్మించిన రిజర్వాయర్ అందుబాటులోకి రాగానే నిర్ణీత వేళల్లో నీటి విడుదలతో పాటు హై ప్రెషర్‌తో సరఫరా ఉంటుంది. నెల రోజులుగా నిర్వహిస్తున్న ట్రయల్ రన్ సత్ఫలితాలను ఇస్తోంది.

\- హరిశంకర్, జనరల్ మేనేజర్, జలమండలి డివిజన్-6



ట్రాఫిక్ కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న ఉన్నతాధికారులు

వ్యక్తి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ పోలీసులకు సన్మానం

బేగంపేట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై స్పృహ కోల్పోయిన వ్యక్తికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన బేగంపేట ట్రాఫిక్ పోలీసులను పోలీస్ ఉన్నతాధికారులు సన్మానించారు. ఈ నెల 16న ప్రకాశ్‌నగర్‌లోని పీఎస్‌టీ జంక్షన్ వద్ద రోడ్డు దాటుతూ సురేష్ అనే యువకుడు కిందపడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఆ సమయంలో ఇక్కడ ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ హుస్సేన్, ఆనంద్ వెంటనే అతడికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడారు. అనంతరం చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుళ్లను ట్రాఫిక్-1 అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ సి.వేణుగోపాల్, ఏసీపీ శంకర్‌రాజు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల డిక్లరేషన్‌ను అమలు చేయాలి

- ఎస్సీ సంఘాల నాయకుల డిమాండ్
- కాంగ్రెస్ నేతలు హామీలను విస్మరించారని ఆగ్రహం

పంజాగుట్ట, మార్చి 17(ఆంధ్రజ్యోతి): చేవెళ్ల డిక్లరేషన్‌లో ఎస్సీ, ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక ఆ పార్టీ నేతలు విస్మరించారని వివిధ సంఘాలకు చెందిన నాయకులు ఆరోపించారు. ఈ నెల 19న ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించాలని, ఇప్పటి వరకు దళిత, గిరిజనుల సంక్షేమం కోసం ఎంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు, దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి.నర్సింహ, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, పీఎంసీ కన్వీనర్ శివలింగం తదితరులు మాట్లాడారు. గత ప్రభుత్వం అమలు చేసిన దళితబంధు పథకం స్థానంలో అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి రూ.12 లక్షలు ఇస్తామని ఇచ్చిన హామీ నేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించి చేతులు దులుపుకుంటున్నారు తప్ప నిధులు విడుదల చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఎస్సీ కార్పొరేషన్‌ను మాల, మాదిగ, ఉపకులాల కార్పొరేషన్లుగా విభజిస్తామని చెప్పారని గుర్తుచేశారు. గత బడ్జెట్లో ఎస్సీల సంక్షేమానికి రూ.33,127 కోట్లు కేటాయించగా, కేవలం రూ.9,824 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని, అసైన్డ్ భూములను కాపాడాలని వారు కోరారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న వివిధ సంఘాల నాయకులు



రహ్మత్‌నగర్ కూడలిలో ఆక్రమణలను తొలగిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

బోరబండ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): రహ్మత్‌నగర్ కూడలి, పరిసర ప్రాంతాలలో ఫుట్‌పాత్ ఆక్రమణలను జీహెచ్ఎంసీ సర్కిల్-19 పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు సోమవారం కూల్చివేశారు. కూల్చివేత సమయంలో ఆస్తుల యజమానులు, దుకాణాల నిర్వాహకులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. యూసుఫ్‌గూడలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నిమ్స్ మే కార్యాలయ ప్రవేశ మార్గం నుంచి రహ్మత్‌నగర్ కూడలి వరకు దుకాణాలు, పాన్ షాపులు, జ్యూస్ దుకాణాలు, టీ కొట్లు, మెకానిక్ షాపులను జేసీబీతో కూల్చివేశారు. కొందరు దుకాణదారులు తమ షెడ్లను స్వచ్ఛందంగా తొలగించారు. రహ్మత్‌నగర్ చౌరస్తాలో రోడ్డు ఆక్రమణలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గత కొంత కాలంగా జీహెచ్ఎంసీ, ఇతర విభాగాల అధికారులకు స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డి వినతిపత్రాలు ఇస్తున్నారు. స్పందించిన పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు మధురానగర్ పోలీసుల సహకారంతో ఆక్రమణలను తొలగించారు. అయితే దుకాణాల తొలగింపు విషయాన్ని ముందుగానే యజమానులకు తెలియజేస్తే బాగుండేదని, కొన్నింటినే కాకుండా ఆక్రమణలన్నీ తొలగించాలని డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్బర్ట్ కురేష్ డిమాండ్ చేశారు. కూల్చివేతలను రహ్మత్‌నగర్ సర్కిల్ వరకే కాకుండా చేపల మార్కెట్ మీదుగా గాంధీ విగ్రహం వరకు కొనసాగించాలని కోరారు. కూల్చివేతల కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ ఎన్.ప్రసీద, సెక్షన్ ఆఫీసర్ నరేష్, మధురానగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస్, ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న చైన్‌మెన్లపై చర్యలు తీసుకోవాలి

- ముప్పిడి నవీన్‌కుమార్

బేగంపేట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ సికింద్రాబాద్, బేగంపేట సర్కిళ్లలో విధులు నిర్వహిస్తూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న చైన్‌మెన్‌లపై చర్యలు తీసుకోవాలని బేగంపేటకు చెందిన దళిత చైతన్య సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్‌కుమార్ మాదిగ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. బేగంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. బేగంపేటలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని, ఇందుకు టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న చైన్‌మెన్‌లే కారణమని ఆయన ఆరోపించారు. ఎక్కడెక్కడ భవన నిర్మాణాలు జరుగుతున్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన చైన్‌మెన్లు నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. నిర్మాణదారులతో లోపాయికారి ఒప్పందాలను చేసుకుని అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఒకేచోట ఏళ్లతరబడి విధులు నిర్వహిస్తున్న వారిని వెంటనే బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



యూనియన్ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న యూనియన్ నాయకులు

పంజాగుట్ట, మార్చి 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ (1535) అధ్యక్షుడు కరణం ప్రమోద్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. డిస్కంలలో పనిచేస్తున్న 23 వేల మంది ఆర్టిజన్లు, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతో పాటు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. సోమవారం జీటీఎస్ కాలనీలోని టీజీఎస్పీడీసీఎల్ యూనియన్ కార్యాలయంలో యూనియన్ 27వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ.. 42 ఏళ్ల వయసు దాటిన చాలామంది ఆర్టిజన్లు పదోన్నతులు లేకుండా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్టిజన్లను ఎటువంటి స్క్రీనింగ్ లేకుండానే రెగ్యులరైజ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లను సైతం రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కోటి, సురేష్ రాజు, లింగం, సోని, అష్మి, పద్మావతి, అనిత, వసంత, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

భవనం పైనుంచి పడి కార్మికుడి మృతి

అల్వాల్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ఓ భవన నిర్మాణ కార్మికుడు పనిచేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడి మరణించాడు. ఈ ఘటన సోమవారం అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా కొల్లంపల్లి గ్రామానికి చెందిన నరసింహ(42) భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తూ అల్వాల్‌లో నివసిస్తున్నాడు. అల్వాల్ వెంకటాపురం ప్రాంతంలో సోమవారం నిర్మాణంలో ఉన్న భవనానికి ప్లాస్టింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడిపోవడంతో నరసింహ అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు భద్రతపై పిల్లలకు అవగాహన

హైదరాబాద్ సిటీ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రతపై పిల్లలకు సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) అవగాహన కల్పిస్తోంది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పిల్లలు రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించనుంది. ఈ మేరకు ఎక్స్(ట్విటర్) వేదికగా వివిధ అంశాలతో పోస్టులు చేస్తున్నారు. జీబ్రా లైన్స్ వద్దే రోడ్డు దాటాలని, ఒకరిచేతులు ఒకరు పట్టుకొని రోడ్లపై నడవాలని, సైకిళ్లపై రాకపోకలు సాగించే పిల్లలు భద్రత కోసం హెల్మెట్ పెట్టుకోవాలని, రోడ్డుపై వెళ్తున్నప్పుడు రెండువైపులా చూసి నడవాలని సూచించారు. సైబరాబాద్ పరిధిలో ఏడాది పొడవునా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఎస్‌సీఎస్‌సీ ప్రతినిధి తెలిపారు.

స్మార్ట్ ఫోన్ ఉంటేనే ఎంసీహెచ్‌లోకి అనుమతి

- ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ నంబర్ చెప్తేనే ఓపీ చీటీ
- గాంధీ మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌లో గర్భిణుల అవస్థలు

అడ్డగుట్ట, మార్చి 17(ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రి ఓపీ భవనం వెనుక వైపు ఉన్న మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ (ఎంసీహెచ్)లో గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారంలో ఆరు రోజులు సేవలందిస్తున్న ఎంసీహెచ్ భవన్‌కు వచ్చే గర్భిణులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎంసీహెచ్ ఓపీలో వైద్య పరీక్షలు చేయించుకోవాలంటే స్మార్ట్ ఫోన్ తప్పనిసరి చేశారు. స్మార్ట్ ఫోన్ లేకుంటే ఆస్పత్రిలోకి అనుమతించడం లేదు. ఓపీ కౌంటర్ బయట అతికించిన క్యూఆర్ కోడ్ స్టిక్కర్‌ను గర్భిణులు స్మార్ట్ ఫోన్‌తో స్కాన్ చేయాలి. అనంతరం ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుపై క్లిక్ చేసి ఫోన్ నంబర్ లేదా హెల్త్ కార్డు నంబర్‌తో పాటు క్యాప్చా ఎంటర్ చేసి నెక్ట్స్ క్లిక్ చేయాలి. అనంతరం వచ్చిన ఓటీపీని ఎంటర్ చేసి నెక్ట్స్ క్లిక్ చేయాలి. అనంతరం డిస్‌ప్లే అయిన కార్డును డౌన్‌లోడ్ లేదా ప్రింట్ తీసుకోవచ్చు. కార్డుపై ఉన్న నంబర్ ఓపీలో చెప్తే గర్భిణులకు ఓపీ చీటీ ఇస్తారు. ప్రతిరోజూ వివిధ జిల్లాలతో పాటు నగరం నలుమూలల నుంచి దాదాపు 120 మంది గర్భిణులు వైద్య పరీక్షల కోసం ఎంసీహెచ్‌కు వస్తుంటారు. ఒక్కొక్కరికి హెల్త్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవడానికి దాదాపు 20 నిమిషాలు పడుతోంది. చిన్న కీ ప్యాడ్ ఫోన్ తెచ్చుకున్న, ఫోన్ తేచ్చుకోని గర్భిణులకు ఓపీ చీటీ ఇవ్వడం లేదు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కేవలం 40 మంది గర్భిణులు మాత్రమే ఆయుష్మాన్ భారత్ కార్డు నంబర్ చెప్పి వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. ఇప్పటికైనా ఆస్పత్రి ఉన్నతాధికారులు స్పందించి ఆస్పత్రికి వచ్చే గర్భిణులందరికీ వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని గర్భిణులు, వారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ భవనం



ఓపీ సెంటర్‌లో క్యూఆర్ కోడ్ వద్ద నిరీక్షిస్తున్న గర్భిణులు

క్యూఆర్ కోడ్ కోసం ప్రత్యేక కౌంటర్

ఎంసీహెచ్ కేంద్రంలో గర్భిణులకు సాయం అందించేందుకు జనహిత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు స్నేహ ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి సేవలందిస్తున్నారు. గర్భిణులకు స్మార్ట్ ఫోన్‌లో క్యూఆర్ కోడ్ ద్వారా ఆయుష్మాన్ భారత్ కార్డు డౌన్‌లోడ్ చేయిస్తున్నారు. ప్రతి రోజూ దాదాపు 30 మందికి ఈ కార్డు డౌన్‌లోడ్ చేయిస్తున్నానని ఆమె తెలిపారు. గర్భిణులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే జనహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సేవలందిస్తున్నామని ఆమె వెల్లడించారు.

ముఖ్యమంత్రిని కలిసిన శ్రీగణేశ్



సీఎం రేవంత్‌రెడ్డితో శ్రీగణేశ్

సికింద్రాబాద్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేశ్ సోమవారం కలిశారు. రాష్ట్రంలోని యువతను దృష్టిలో పెట్టుకుని రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని కంటోన్మెంట్ యువత సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

భట్టి విక్రమార్కకు ఆహ్వానం



భట్టి విక్రమార్కకు ఆహ్వాన పత్రం అందజేస్తున్న శ్రీగణేశ్ తదితరులు

ఎగ్జిబిషన్ మైదానంలో ఏప్రిల్ 10న జరిగే మహావీర్ జయంతి వేడుకలకు రావాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ ఆహ్వానించారు. సోమవారం ప్రజాభవన్‌లో ఆయనను కార్యక్రమ నిర్వాహకులతో పాటు ఎమ్మెల్యే కలిశారు. మహావీర్ జయంతిని పురస్కరించుకుని జరిపే భగవాన్ మహావీర్ జన్మ కల్యాణక్ 2624వ ఆహ్వాన పత్రికను భట్టి విక్రమార్కకు అందజేశారు.



జోనల్ కమిషనర్ రవి కిరణ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

కమ్యూనిటీహాలు నిర్మించండి

● సికింద్రాబాద్ జోనల్ కమిషనర్‌కు బీఎస్పీ నేతల వినతి

అడ్డగుట్ట, మార్చి 17(ఆంధ్రజ్యోతి): అడ్డగుట్ట డివిజన్ ఆజాద్‌చంద్రశేఖర్ నగర్ బస్తీలో కమ్యూనిటీహాలు నిర్మించాలని కోరుతూ సోమవారం బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బక్కూరి నర్సింగ్‌రావు, సికింద్రాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు జోగు ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి కిరణ్, వినయ్, అబీద్ కలిసి జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జోగు ఈశ్వర్ మాట్లాడుతూ అడ్డగుట్ట డివిజన్‌లోని ఆజాద్‌చంద్రశేఖర్‌నగర్ బస్తీలో గతంలో కమ్యూనిటీహాలు ఉండేదని, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకు అడ్డుగా ఉందని కమ్యూనిటీహాలును కూల్చివేశారని తెలిపారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న కమ్యూనిటీహాలు స్థలంలో నూతన కమ్యూనిటీహాలు నిర్మించాలని కోరారు.



కేటీఆర్, జగదీశ్‌రెడ్డి ఫొటోలను దహనం చేస్తున్న కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు

కేటీఆర్, జగదీశ్‌రెడ్డి ఫొటోలు దహనం

అడ్డగుట్ట, మార్చి 17(ఆంధ్రజ్యోతి): స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌ల ఫొటోలను కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఆధ్వర్యంలో తుకారాంగేట్ ఇందిరా గాంధీ విగ్రహం వద్ద సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సంగీత మాట్లాడుతూ దళితులను, కాంగ్రెస్ పార్టీని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నాయకులు రాంలీల, మేరీ, సలోమి, పద్మ, లలిత, వరలక్ష్మి, రవి, సాలమ్మ పాల్గొన్నారు.

రేపు తాడ్‌బంద్ ఆంజనేయస్వామి దేవాలయ హుండీ లెక్కింపు

బోయినపల్లి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ తాడ్‌బంద్ శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో ఈ నెల 19న హుండీ ఆదాయం లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి నరేందర్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు సీసీ కెమెరాలు, పోలీసుల నిఘాలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తుల సమక్షంలో ఈ హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

శ్రీరామనవమి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు



సమావేశంలో పాల్గొన్న బొల్లారంవాసులు

తిరుమలగిరి మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ఏప్రిల్ 6న శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని బొల్లారం డౌటన్ బజార్ లోని హనుమాన్ దేవాలయం ఈఓ మహేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానికులతో ఆలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి వేడుకల నిర్వహణకు భక్తులు, స్థానికులు సహకారం అందించాలని కోరారు.

భానుక నర్మదకు సన్మానం



కంటోన్మెంటు బోర్డు నామినేటెడ్ సభ్యురాలుగా బాధ్యతలు స్వీకరించిన భానుక నర్మదను కంటోన్మెంటు బోర్డు 7వ వార్డు మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్‌కుమార్ సోమవారం బోర్డులోని ఆమె కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెను కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ వార్డు-7 సీనియర్ నాయకులు ఎర్రోళ్ల రుక్మయ్య, చిన్నన్న, బీసీ విభాగం ఉపాధ్యక్షుడు ఉమేష్, సోషల్ మీడియా కన్వీనర్ రాజారెడ్డి ఉన్నారు.

– తిరుమలగిరి మార్చి 17 (ఆంధ్రజ్యోతి)

ఎంసీహెచ్‌లో ఎంట్రీ తిప్పలు

స్మార్ట్‌ఫోన్ ఉంటేనే లోపలికి అనుమతి

● 'అభ' హెల్త్ కార్డు నంబర్ చెప్తేనే ఓపీ చీటీ
● గాంధీ మదర్ చైల్డ్ హాస్పిటల్‌లో గర్భిణుల అవస్థలు



ఓపీ సెంటర్‌లోని క్యూఆర్ కోడ్ వద్ద నిరీక్షిస్తున్న గర్భిణులు



మదర్ చైల్డ్ హాస్పిటల్ భవనం

అడ్డగుట్ట, మార్చి 17(ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రి ఓపీ భవనం వెనుక వైపు ఉన్న మదర్ చైల్డ్ హాస్పిటల్ (ఎంసీహెచ్)లోకి స్మార్ట్‌ఫోన్ ఉంటేనే అనుమతి ఇస్తుండడంతో గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు గర్భిణుల వద్ద చిన్నఫోన్లు ఉండడంతో వారి బాధలు వర్ణనాతీతం. దీంతో వారంలో ఆరు రోజులు సేవలందిస్తున్న ఈ ఎంసీహెచ్ భవన్‌కు వచ్చే గర్భిణులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.

ఎంసీహెచ్ ఓపీ కౌంటర్ బయట అతికించిన క్యూఆర్ కోడ్ స్టిక్కర్‌ను గర్భిణులు స్మార్ట్‌ఫోన్‌తో స్కాన్‌చేయాలి. అనంతరం అభ(ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) హెల్త్ కార్డుపై క్లిక్ చేసి ఫోన్ నంబర్ లేదా అభ హెల్త్ కార్డు నంబర్‌తో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి నెక్స్ట్‌పై క్లిక్‌చేయాలి. అనంతరం వచ్చిన ఓటీపీని ఎంటర్ చేసి నెక్స్ట్‌పై క్లిక్‌చేయాలి. అనంతరం డిస్‌ప్లే అయిన అభ హెల్త్ కార్డును డౌన్‌లోడ్ లేదా ప్రింట్ తీసుకోవచ్చు. అభ కార్డుపై ఉన్న నంబరు ఓపీలో చెబితే గర్భిణులకు చీటీ ఇస్తారు. ప్రతిరోజూ వివిధ జిల్లాలతో పాటు నగరం నలుమూలల నుంచి దాదాపు 120 మంది గర్భిణులు వైద్య పరీక్షల కోసం ఎంసీహెచ్‌కు వస్తుంటారు. ఒక్కొక్కరికి అభ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవడానికి దాదాపు 20 నిమిషాలు పడుతోంది. చిన్న కీప్యాడ్ ఫోన్లు తెచ్చుకున్న, ఫోన్లు తేచ్చుకోని గర్భిణులకు ఓపీ చీటీ ఇవ్వడం లేదు. దీంతో గర్భిణులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కేవలం 40 మంది గర్భిణులే అభ కార్డు నంబర్ చెప్పి ఓపీ చీటీ తీసుకుని, వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. ఇప్పటికైనా ఆస్పత్రి ఉన్నతాధికారులు స్పందించి గర్భిణులకు వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని గర్భిణులు, వారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

క్యూఆర్ కోడ్ కోసం ప్రత్యేక కౌంటర్



ఎంసీహెచ్ కేంద్రంలో గర్భిణులకు సాయం అందించేందుకు జనహిత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు స్నేహ ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి సేవలందిస్తున్నారు. గర్భిణులకు స్మార్ట్‌ఫోన్‌లో క్యూఆర్ కోడ్ ద్వారా ఆయుష్మాన్ భారత్ కార్డు డౌన్‌లోడ్ చేయిస్తున్నారు. రోజూ దాదాపు 30 మందికి అభకార్డు డౌన్‌లోడ్ చేయిస్తున్నానని ఆమె తెలిపారు. గర్భిణులు ఇబ్బందులు పడకూడదనే జనహిత స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవలందిస్తున్నామని తెలిపారు.

చేవెళ్ల డిక్లరేషన్‌ను అమలు చేయాలి

● ఎస్సీ సంఘాల నాయకుల డిమాండ్
● కాంగ్రెస్ నేతలు హామీలను విస్మరించారని ఆగ్రహం



సమావేశంలో అభివాదం చేస్తున్న వివిధ సంఘాల నాయకులు

పంజాగుట్ట, మార్చి 17(ఆంధ్రజ్యోతి): చేవెళ్ల డిక్లరేషన్‌లో ఎస్సీ, ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక ఆ పార్టీ నేతలు విస్మరించారని వివిధ సంఘాలకు చెందిన నాయకులు ఆరోపించారు. ఈ నెల 19న ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించాలని, ఇప్పటి వరకు దళిత, గిరిజనుల సంక్షేమం కోసం ఎంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు, దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి.నర్సింహ, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, పీఎంసీ కన్వీనర్ శివలింగం తదితరులు మాట్లాడారు. గత ప్రభుత్వం అమలు చేసిన దళితబంధు పథకం స్థానంలో అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి రూ.12 లక్షలు ఇస్తామని ఇచ్చిన హామీ నేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించి చేతులు దులుపుకుంటున్నారు తప్ప నిధులు విడుదల చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఎస్సీ కార్పొరేషన్‌ను మాల, మాదిగ, ఉపకులాల కార్పొరేషన్లుగా విభజిస్తామని చెప్పారని గుర్తు చేశారు. గత బడ్జెట్లో ఎస్సీల సంక్షేమానికి రూ.33,127 కోట్లు కేటాయించగా, కేవలం రూ.9,824 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని, అసైన్డ్ భూములను కాపాడాలని వారు కోరారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



యూనియన్ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న యూనియన్ నాయకులు

పంజాగుట్ట, మార్చి 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ (1535) అధ్యక్షుడు కరణం ప్రమోద్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. డిస్కంలలో పనిచేస్తున్న 23 వేల మంది ఆర్టిజన్లు, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతో పాటు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. సోమవారం జీటీఎస్ కాలనీలోని టీజీఎస్పీడీసీఎల్ యూనియన్ కార్యాలయంలో యూనియన్ 27వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ.. 42 ఏళ్ల వయసు దాటిన చాలామంది ఆర్టిజన్లు పదోన్నతులు లేకుండా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్టిజన్లను ఎటువంటి స్క్రీనింగ్ లేకుండానే రెగ్యులరైజ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లను సైతం రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కోటి, సురేష్ రాజు, లింగం, సోని, అష్మి, పద్మావతి, అనిత, వసంత, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నాలాల్లో థర్మకోల్ వేస్తున్న వారికి నోటీసులు ఇవ్వండి

బౌద్ధనగర్‌లో ఉపకమిషనర్, కార్పొరేటర్ పర్యటన



బౌద్ధనగర్‌లో నాలాలను పరిశీలిస్తున్న ఉపకమిషనర్ సుభాష్‌రావు, కార్పొరేటర్ కంది శైలజ

బౌద్ధనగర్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): నాలాల్లో థర్మకోల్ వేస్తున్న షాపుల నిర్వాహకులకు నోటీసులు ఇవ్వాలని అధికారులకు జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ ఉపకమిషనర్ సుభాష్‌రావు ఆదేశించారు. బౌద్ధనగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో సోమవారం స్థానిక కార్పొరేటర్ కంది శైలజ వివిధ విభాగాల అధికారులతో కలిసి సుభాష్‌రావు పర్యటించారు. అల్లాడిరాజ్‌కుమార్‌నగర్‌లో నాలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలాలో థర్మకోల్‌తో పాటు చెత్త ఉండటంతో వెంటనే వాటిని తీయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాలా పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీకాంత్, జలసాయి తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న ఉన్నతాధికారులు

వ్యక్తి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ పోలీసులకు సన్మానం

బేగంపేట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై స్పృహ కోల్పోయిన వ్యక్తికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన బేగంపేట ట్రాఫిక్ పోలీసులను పోలీస్ ఉన్నతాధికారులు సన్మానించారు. ఈ నెల 16న ప్రకాశ్‌నగర్‌లోని పీఎన్‌టీ జంక్షన్ వద్ద రోడ్డు దాటుతూ సురేష్ అనే యువకుడు కిందపడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఆ సమయంలో ఇక్కడ ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ హుస్సేన్, ఆనంద్ వెంటనే అతడికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడారు. అనంతరం చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుళ్లను ట్రాఫిక్-1 అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ సి.వేణుగోపాల్, ఏసీపీ శంకర్‌రాజు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న చైన్‌మెన్లపై చర్యలు తీసుకోవాలి

● ముప్పిడి నవీన్‌కుమార్

బేగంపేట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ సికింద్రాబాద్, బేగంపేట సర్కిళ్లలో విధులు నిర్వహిస్తూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న చైన్‌మెన్‌లపై చర్యలు తీసుకోవాలని బేగంపేటకు చెందిన దళిత చైతన్య సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్‌కుమార్ మాదిగ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. బేగంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. బేగంపేటలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని, ఇందుకు టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న చైన్‌మెన్‌లే కారణమని ఆయన ఆరోపించారు. ఎక్కడెక్కడ భవన నిర్మాణాలు జరుగుతున్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన చైన్‌మెన్లు నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. నిర్మాణదారులతో లోపాయికారి ఒప్పందాలను చేసుకుని అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఒకేచోట ఏళ్లతరబడి విధులు నిర్వహిస్తున్న వారిని వెంటనే బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

● చలివేంద్రం ప్రారంభం



గ్రేటర్ హైదరాబాద్ వినియోగదారుల హక్కుల ఫోరం ప్రధాన కార్యదర్శి పొల్కంపల్లి మధుబాబు ఆధ్వర్యంలో లాలాపేట్‌లోని శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత చలివేంద్రాన్ని లాలాగూడా ఎస్‌ఐ గంగాధర్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శివాంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు వంజరి ముత్యాలు, క్రిష్ణమూర్తి, శివకుమార్, శంకర్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

– తార్నాక, మార్చి 17 (ఆంధ్రజ్యోతి)



ఎలక్ట్రిక్ ఆటో, కృత్రిమ అవయవాలను అందజేసిన ఫౌండేషన్ ప్రతినిధులు

దివ్యాంగులకు కృతిమ అవయవాలు అందజేత

పద్మారావునగర్, మార్చి, 17 (ఆంధ్రజ్యోతి): పద్మారావునగర్‌లోని శ్రీవత్స నృసింహ పాలపర్తి ఓరంపూడి ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో సోమవారం దివంగత పాలపర్తి వెంకటేశ్వర్లు స్మృత్యర్థం పలువురు దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను అందజేశారు. నలుగురికి వీల్‌చైర్లను, ఒకరికి కృతిమ ఎడమ కాలు, ఇద్దరికి కాలిపర్లను అందజేశారు. నూరవ జన్మదినాన్ని జరుపుకుంటున్న విష్ణుబొట్ల సౌభాగ్యలక్ష్మి కుటుంబసభ్యులు సమకూర్చిన ఎలక్ట్రిక్ ఆటోను జనహిత సేవా ట్రస్ట్, జానకి జీవన్ మానసిక దివ్యాంగుల పాఠశాలకు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో పాలపర్తి రమేశ్, నరసింహమూర్తి, డాక్టర్ అనుపమ తదితరులు పాల్గొన్నారు.

యాదవ మహాసభ కార్యదర్శిగా శ్వేతాయాదవ్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న శ్వేతాయాదవ్

బోయిన్‌పల్లి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): అఖిలభారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బోయిన్‌పల్లికి చెందిన చిన్నాల శ్వేతాయాదవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం బోయిన్‌పల్లిలోని తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అఖిలభారత యాదవ మహాసభ మహిళా విభాగాన్ని బలోపేతం చేయడమే తన లక్ష్యమని అన్నారు. తన నియామకానికి సహకరించిన సంఘం పెద్దలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీందర్ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యాదవ మహాసభ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు.

నకిలీ 'ఆపిల్' పరికరాలు విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

తిరుమలగిరి మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ఆపిల్ కంపెనీకి చెందిన నకిలీ పరికరాలను విక్రయిస్తున్న ఇద్దరిని తిరుమలగిరి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన మహ్మద్ ఫర్మాన్(20), మహ్మద్ అమీర్(29) ఇద్దరు స్నేహితులు. వీరు నగరానికి వచ్చి అమాయకులకు ఆపిల్ కంపెనీ పేరుతో నకిలీ వాచ్‌లు, ఐపాడ్స్, ఎయిర్‌పాడ్స్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వారి వద్ద తిరుమలగిరి ఆర్మీ క్వార్టర్స్‌కు చెందిన ఓ అధికారి వివిధ పరికరాలు కొనుగులు చేశాడు. అనంతరం ఆ పరికరాలు పని చేయకపోవడంతో మోసపోయానని గ్రహించిన ఆర్మీ అధికారి తిరుమలగిరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని లాల్‌బజార్‌లో నకిలీ పరికరాలను విక్రయిస్తుండగా మహ్మద్ ఫర్మాన్, మహ్మద్ అమీర్‌లను అదుపులోకి తీసుకున్నారు. సోమవారం వారిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

డివైడర్‌ను ఢీకొట్టిన కారు.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

బంజారాహిల్స్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణానగర్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్తున్న ఓ కారు వేగంగా దూసుకువచ్చి మెట్రో డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడని, అందుకే ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు.

మద్యం దుకాణానికి వెళ్లొచ్చేసరికి కారు మాయం

పంజాగుట్ట, మార్చి 17(ఆంధ్రజ్యోతి): యజమాని మద్యం కొనుగోలు చేయడానికి వెళ్లిన సమయంలో కారు చోరీకి గురైన ఘటన ఆదివారం రాత్రి పంజాగుట్ట పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమీర్‌పేట్ లీలానగర్‌కు చెందిన తోట ప్రసాద్ ఈ నెల 16న రాత్రి స్నేహితుడితో కలిసి సికింద్రాబాద్‌లోని దక్కన్ క్లబ్‌లోకు వెళ్లాడు. అక్కడి నుంచి రాత్రి 8.45 గంటలకు తన కారులో ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యలో బేగంపేట్ గ్రీన్ పార్క్ హోటల్ సమీపంలో కారును రోడ్డుపై ఉంచి మద్యం కొనుగోలు చేసేందుకు వైన్స్‌కు వెళ్లాడు. వెంటనే వచ్చేస్తాను కదా అనుకుని ఇంజిన్ ఆన్‌లోనే ఉంచాడు. అయితే, మద్యం కొనుగోలు చేసి వచ్చేసరికి కారు కనిపించలేదు. దీంతో ఆదివారం రాత్రి పంజాగుట్ట పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అతడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు.

బైక్‌పై వెళ్తున్న వారిని బెదిరించి డబ్బు లాక్కున్న ఆటో డ్రైవర్

బంజారాహిల్స్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనంపై వెళ్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను బెదిరించి డబ్బులు లాక్కున్న ఆటో డ్రైవర్‌పై కేసు నమోదైంది. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 13కు చెందిన పి.రాఘవేంద్ర సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 16న స్నేహితుడు నితీష్ రెడ్డితో కలిసి మాదాపూర్‌లో సినిమాకు వెళ్లాడు. తిరిగి వచ్చేటప్పుడు జూబ్లీహిల్స్ రోడ్డు 45 వైపు నుంచి వస్తుండగా ఎదురుగా ఆటో రావడంతో డ్రైవర్‌ను ఆపేందుకు ప్రయత్నించారు. అతడు ఆపకుండా వెళ్లిపోయాడు. అయితే బైక్‌పై వారు వస్తుండగా ఆ ఆటో డ్రైవర్ వారిని అడ్డగించి ద్విచక్రవాహనం తాళం లాక్కున్నాడు. అనంతరం రాఘవేంద్ర వద్ద ఉన్న రూ.5000 లాక్కున్నాడు. మరో వెయ్యి రూపాయలు ఆన్‌లైన్ ద్వారా తీసుకున్నాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ జుబైర్‌పై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.